# సాత్వికులు ధన్యులు

## Blessed Are The Meek

*"సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు." మత్తయి 5:5*

## పాఠం

"ప్రావుస్" (Praus) అనే గ్రీకు పదం ఇలా తర్జుమా చేయబడింది: సాత్వికము, తగ్గింపు మరియు మృదుత్వము. "నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము" అని చెప్పటాన్ని బట్టి దాని ఉపయోగం యొక్క అంతర్దృష్టిని యేసు మనకిచ్చాడు. మన పాపాల నిమిత్తమై ఆయన సిలువకు వెళ్ళకముందు రాత్రి ప్రార్థనలో ఆయన మన తండ్రియైన దేవునితో మాట్లాడుచుండెను (మార్కు 14:36). సాత్వికము అనేది ఆత్మలో ఒక గుణమై వుంది. ఆ గుణంలో మనం దేవుని వ్యవహారాలను మంచిగా అంగీకరిస్తాం. దేవుని ఆత్మీయ నియమాలతో విభేదించని ప్రభుత్వ సామాజిక నిబంధనలను మనం అంగీకరిస్తాం (అపొ. కార్య. 5:29; రోమా 13:1; 1 పేతురు 2:13,14).

"సాత్వికము" అనే పదం యొక్క అర్థాన్ని మనం సులభంగా నేర్చుకోగలిగిన ప్పటికిని, సాత్వికుని వైఖరి యొక్క అవగాహన కావాలంటే మరింత అభ్యాసం అవసరం. సాత్వికంగా ఉండటం వలన కలిగే ఫలితం కాని, బహుమానం కాని మన అభ్యాసం ప్రారంభించటానికి ఒక ఆధారం వంటిది. భూమిని స్వతంత్రించుకోవటం అంటే అర్థమేమిటి? మన వాక్య భాగంలో స్వతంత్రించుకొనుట అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం మత్తయి 25:34 లో వాడబడింది. విశ్వాసులైన క్రైస్తవులు పరలోక రాజ్యమును స్వతంత్రించుకొందురు. రెండు సందర్భాలలోను స్వతంత్రించు కొనుట అనేది వాడబడింది, మన స్వంతానికి మనం పొందేది అని దాని అర్థం. వారసులు ఒక ఇంటిని స్వతంత్రించుకునేలా ఖచ్చితంగా అదే విధంగా మనం పరలోకాన్ని గాని, భూమిని గాని స్వతంత్రించుకుంటాం అని యేసు ఉద్దేశించాడని మనం తలంచము; అయినా, ఒక వ్యక్తి స్వంతంగా కలిగియుండటం అనే భావం ఉదహరించబడింది. యేసు మరలా తిరిగి వచ్చేటప్పుడు మనం నివసించటానికి స్వంత స్థలంగా విశ్వాసులైన క్రైస్తవులు దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకుంటారు. మనల్ని నిత్య జీవమునకు బలపరిచేలా దేవుని రాజ్యం యొక్క ఆత్మీయ సౌలభ్యాలు మనకు అందుబాటులో ఉన్నాయి (ప్రకటన 3:21).

ప్రకృతి నియమాలను నేర్చుకునేవారు ఇతరులు కలిగియుండని విధంగా వారు ఉపయోగించటానికి భూమిని కలిగియుంటారు. అంటే, వారు నేర్చుకున్నది మనకు చెప్పనంతవరకు ఈ భూమి వారికి ఉపయోగపడినట్లుగా మనకు ఉపయోగపడదు. మన వాక్య భాగమందు సాత్వికము అనే ఉద్రేక వైఖరిని గూర్చి యేసు చెప్పిన మాటను మనం అర్థం చేసుకోవడానికి, బహుశ విజయవంతమైన శాస్త్రవేత్త వైఖరిని అభ్యసించటం మనకు సహాయ పడుతుంది. ఒక నిజమైన శాస్త్రవేత్త విశ్వంలో దేవుడు ఉంచిన నియమాలకు సంబంధించి సాత్వికమైన ఉద్రేక వైఖరిని పోషించుటకు కట్టుబడి యుంటాడు. అయినప్పటికిని, కొంతమంది శాస్త్రవేత్తలు యేసు చేత బోధింపబడిన దేవుని ఆత్మీయ నియమాలకు సంబంధించి సాత్వికమును ఎన్నటికిని వృద్ధి చేసుకోరు.

ప్రకృతి నియమాలకు వ్యతిరేకంగా బుద్ధిహీనతతో నడుచుకున్నట్లయితే ఏం జరుగుతుందో మనం గుర్తించగలం. ఉదాహరణకు, బాగా ఎత్తులో ఎగురుతున్న విమానంలో నుండి మనం గనుక పారాచ్యూట్ లేకుండా దూకితే గురుత్వాకర్షణ నియమము మనకు పెద్ద సమస్యను ఇస్తుంది. హిమాలయ పర్వతాలలో ఒక రైతు విత్తనాలు విత్తితే ప్రయోజనమేమి ఉండదు. ఒక పిల్లవాడు నడవటం నేర్చుకుంటున్న సమయంలో గురుత్వాకర్షణ నియమము పట్ల సాత్వికమైన ఉద్రేకాన్ని వృద్ధి చేసుకోవడం ప్రారంభిస్తాడు. దేవుని ప్రకృతి నియమాలకు సంబంధించి సాత్వికముతో ఉండటాన్ని జీవితపు తొలి దినాలలో ప్రజలు నేర్చుకుంటారు.

సాత్వికమైన ఉద్రేకము అంటే ఒకడు తనకు తాను నిబంధన క్రింద గాని నియమము క్రింద గాని ఉంచుకునే వైఖరి. ఒక స్నేహితుని ఇంటికి వెళ్లినప్పుడు, వెళ్లిన సాత్వికులు ఆ ఇంటి నిబంధనలకు కట్టుబడి ఉంటారు. ఈ వైఖరి అన్నిటిని ఎదుర్కోవడంలో సాధారణమైనదిగా మారుతుంది. సాత్వికము అనేది స్కూలులో, ఉద్యోగంలో, ఒక బృందంలో లేదా నేల యొక్క నియమముల పట్ల ఒక వ్యక్తి చూపించే ఉద్రేక వైఖరి. స్కూలులో ఇతర సిబ్బందితో వారికెలాంటి సమస్యలుండవు. వారి స్నేహితుల ఇళ్లకు ఎల్లప్పుడూ ఆహ్వానించబడతారు. మనం గనుక నియమాలకు విధేయులమైతే చాలా విరోధాలను మనం ఎలా తప్పించుకోగలమో మనం చూడగలం. మనం సాత్వికులై వుండాలని యేసు బోధించాడు, ఎందుకంటే మనం సంతోషంగా ఉండాలని ఆయన కోరాడు.

ప్రకృతి నియమాలకు సంబంధించి, అనేక భౌతిక ఇబ్బందుల నుండి మనల్ని మనం రక్షించుకుంటాము. అలాగే జీవ నియమములను మనం గౌరవించాల్సిన అవసరత ఉంది. ఇది మన "స్వభావాల"కు కలిగే ఇబ్బంది నుండి మనల్ని రక్షిస్తుంది, ఎఫెసీ. 4:17-19. యేసు మనకు జీవపు వెలుగైయున్నాడు. మానవులు ఎలా సృష్టించబడ్డారో వివరించే నియమాలను ఆయన బోధించాడు మరియు ప్రదర్శించాడు. క్రైస్తవులకు బయలుపరచబడిన జీవ నియమాలు క్రొత్త నిబంధన నియమాలైయున్నవి (హెబ్రీ. 8:10). యేసుక్రీస్తు యాజకత్వం యొక్క రక్తం ద్వారా క్రొత్త నిబంధన అనుగ్రహించబడింది (లూకా 22:20; 1 కొరింథీ. 8:6; హెబ్రీ. 8:6). ఈ జీవ

నియమాలు మన "స్వభావము"ల పైన వ్రాయబడినప్పుడు (ముద్రించబడి నప్పుడు), అవి మన ఉద్రేక వైఖరులలో కనుపరచబడతాయి. ఉద్రేక వైఖరులు మన వ్యక్తిత్వంలో పని చేసే మూలకాలైయున్నవి. యేసు చేత బోధించబడి ప్రదర్శించబడిన ఈఉద్రేకాలు సంతోషకరమైన ప్రజలుగా మారటానికి సహాయం చేస్తాయి. యేసు "ఏం చెప్పాడో అది చేసాడు." ఆయన బోధించిన వైఖరులకు ఆయన వ్యక్తిత్వం కూడా జత చేయబడింది:

> *ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సుగలవాడను గనుక మీ మీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి. మత్తయి 11:28-30.*
>
> *ఇదిగో నీ రాజు సాత్వికుడై, గాడిదను భారవాహక పశువు పిల్లయైన చిన్న గాడిదను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడని సీయోను కుమారితో చెప్పుడి. మత్తయి 21:5.*

మానవాళి జీవితమనే త్రోవలో ఒక్కసారే నడుస్తారు. ఈ నడకను మనం ఎప్పుడూ అనుభవించలేదు. అదే సమయంలో మనం మారుతున్న విధానాలలో కొనసాగు తున్నాం. ఇది మన అంతరంగ పురుషునికి మరియు బాహ్యపురుషునికి వర్తిస్తుంది (2 కొరింథీ. 4:16). క్రైస్తవులమైన మనం వేసే తప్పటడుగుల కోసం క్షమాపణ కలిగియున్నాము, కాని వాటిని మరలా మరలా వేయకూడదు. మనం సరైన అడుగు వేయాల్సిన వారమైయున్నాం; అంటే జీవపు వెలుగైన ఆయనతో "కలిసి కాడిని మోయవలెను" (1 యోహాను 1:2). ఆయనకు మార్గం తెలుసు మరియు ఆయనే మార్గం. యేసు తన తండ్రి చిత్తం విషయంలో సాత్వికుడు. ఆయన శ్రమను అనుభవించిన విషయాల నుండి విధేయతను నేర్చుకున్నాడు (హెబ్రీ. 5:7). ఆయన సాత్వికుడైనప్పటికిని ఆయన శ్రమపడ్డాడు. యేసు బోధలను అంగీకరించే క్రైస్తవులు యేసు కాడిని మోయటానికి ఇష్టపడతారు. ఇదే సాత్వికమునకు ప్రారంభం. మనం శ్రమ పడుచున్నప్పుడు కూడా సాత్వికంగానే ఉండాలని నిశ్చయించబడ్డాము. కొన్ని సార్లు మనం నీతి నిమిత్తమై దూషించబడి హింసించ బడతాము (మత్తయి 5:10-12). మనం గనుక సాత్వికులమైతే మనం తిరిగి దూషించము. పగ తీర్చుకోవడానికి మనం శక్తిమంతులమైనను సరే, మన కోసం జాగ్రత్త వహించేలా మనం దేవుడ్ని నమ్ముతాము (రోమా 12:14-21).

న్యాయము కాని హింస వలన కలిగే శ్రమను తప్పించుకోవడానికి ఒక వ్యక్తి శక్తి కలిగియుండియు దానిని అంగీకరించ గలిగినప్పుడు సాత్వికము కనుపరచ బడుతుంది. యూదులకు దేవుని రాజ్యాన్ని తగ్గింపుతో ప్రకటించటానికి తన పరలోక స్థితిని యేసు సాత్వికంగా వదులుకున్నాడు (ఫిలిప్పీ. 2:6-8). సిలువపై మరణాన్ని ఆయన అడ్డుకోగలడు కాని ఆయన అడ్డుకోలేదు. మనల్ని గూర్చి దేవుడు కలిగియున్న వాంఛల పట్ల ఆయన సాత్వికుడైయుండెను. ఇది సాత్వికము యొక్క ఉద్రేక వైఖరిని కనుపరిచే విధానం. ఇది వృద్ధి చెందటానికి కష్టతరమైనదిగా కనబడవచ్చు; అయినా, యేసు తన కాడి తేలికైనదని మనకు అభయమిచ్చాడు. సాత్వికము అనే ఉద్రేకాన్ని మనం వృద్ధి చేసుకోవడానికి ముందు ఆయన కాడిని మోయాలని మనం తప్పక నిర్ణయించుకోవాలి.

సాత్వికులు భూమిని స్వతంత్రించుకొందురని యేసు వాగ్దానం చేసాడు అయినా, ఇది భూమి మరియు భవనాల యొక్క అక్షరార్థమైన వారసత్వపు విధానంలో అర్థం చేసుకోవడానికి కాదు; మనం మంచి పనివారంగా ఉండటానికి సాత్వికులమైతే అది అర్థం అవుతుంది. ప్రకృతి నియమాలకు మనం కట్టుబడియున్నప్పుడు భూమి మనకు చెందింది అవుతుంది, ఎందుకంటే భౌతికంగా జీవించటానికి మన కోసం ఈ నియమాలు పని చేస్తాయి. మనం అన్వేషించటానికి, స్వాధీనం చేసుకోవటానికి మరియు నేర్చుకోవడానికి భూమి అంతటిని మనం కలిగియున్నాం. ఇది స్నేహపూర్వక భూమి అని మనం కనుగొంటాము. ప్రభుత్వ నియమాలు దేవుని ప్రజల కోసం తయారు చేయబడ్డాయి (రోమా 13:1-7). అవి దైవభక్తి గల ప్రజల ప్రయోజనం కోసం పని చేస్తాయి (1 తిమోతి 1:8-11).

**ఈ క్రింద ఒక సాత్వికుడైన క్రైస్తవుని కోసం ఉన్న లాభాల జాబితా ఉంది:**

1. దేవుని ఆత్మీయ నియమాలను మనం మంచిగా అంగీకరిస్తాము గనుక బలమైన గుణాన్ని మనం కలిగియుంటాము.
2. శ్రమల ఫలితంగా బలమైన గుణం.
3. జీవితంలో యేసుతో పాటుగా పరిపాలిస్తాము. రోమా 5:17.
4. దూషించువారితో అత్యల్ప సమస్యలు మాత్రమే ఎందుకంటే మనం తిరిగి దూషించము.
5. భూమి/పొలము యొక్క నియమాలతో తక్కువ సమస్యలు.
6. ప్రమాదములుండవు కనుక ఇబ్బంది ఉండదు.
7. వ్రాయబడని నియమాలను మర్యాదతో మనం అంగీకరిస్తాము గనుక సామాజిక అంగీకరణను పొందుతాము.
8. క్రొత్త జన్మ మరియు విశ్వాసమూలంగా నీతిమంతులుగా తీర్చబడుట.
9. మనం ఆయనను ఆరాధిస్తున్నాం గనుక మన గుణాన్ని బలపరిచే బహుమానాలు దేవుని నుండి వస్తాయి.

ఆయన సింహాసనం యెదుట మనం సాత్వికంతో వందనం చేయనంత వరకు ఆత్మతోను సత్యముతోను దేవునికి మనం ఆరాధన చేయలేము. అలా ఆరాధన చేయగలిగినప్పుడు మాత్రమే మనం నిజంగా భూమిని స్వతంత్రించుకుంటాము (మత్తయి 6:33).

## సారాంశం

సాత్వికము అంటే ఏమిటి? అసలైన గ్రీకు పదం ప్రవుటెస్ (prautes) ను నిజమైన అర్థం కోల్పోకుండా ఇంగ్లీషు భాషలోనికి అనువదించడం కష్టం. చాలా సార్లు ఇంగ్లీషులో సాత్వికము (meekness) ను బలహీనత (weakness)గా వాడతాము. సాత్వికమైన వ్యక్తిగా ఉండటానికి తనకు తానుగా సహాయం చేసుకోవడానికి శక్తి లేని ఒక వ్యక్తిని మనం సూచించవచ్చు. కాని గ్రీకు పదం యొక్క పూర్తి అర్థం ఇది కాదు. వాస్తవానికి ఇది హృదయం యొక్క వైఖరిని వివరిస్తుంది. అది ఏమిటంటే, మొట్టమొదటిగా దేవుని పట్ల ఆయన మనతో వ్యవహరించేదంతయు మంచిది అని భావించే వైఖరి; కాబట్టి, ఆయనతో వాదించకుండా, ఆయనను ఎదిరించకుండా మనం జీవిస్తాము. ఈ పదం ఉపయోగించబడిన లేఖనాలు క్రింద ఉన్నాయి:

| | |
|---|---|
| తీతు 3:2 - | మనుష్యులందరి యెడల సాత్వికము కలిగియుండండి. |
| గలతీ. 6:1 - | సాత్వికమైన మనస్సుతో పొరపాటు చేసినవారిని మంచి దారికి తీసుకుని రావాలి. |
| 2 తిమోతి 2:25 - | జగడమాడే వారితో సాత్వికంగా ఉండండి. |
| యాకోబు 1:21 - | దేవుని వాక్యాన్ని సాత్వికంతో అంగీకరించండి. |
| 1 పేతురు 3:15 - | సాత్వికంతో మన నిరీక్షణను వివరించాలి. |

మన సాత్వికమైన వైఖరిని మొదట దేవుని యెదుట కనుపరచాలి. అది ఆయన నుండి వచ్చిన మన ఆత్మ కొరకైన ఆయన జీవ నియమమై వుంది. యేసుక్రీస్తు, తండ్రియైన దేవుని యొక్క ఖచ్చితమైన వివరణ కాగా ఆయన ఆత్మ యొక్క జీవితం ఎలా కనిపించే వివరణగా ఉందో మనం ఆయన జీవితాన్ని చూడటాన్ని బట్టి అర్థం చేసుకోగలం (హెబ్రీ. 1:3). ప్రతి శిశువు యొక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చును (హెబ్రీ. 12:9). శిశువు యొక్క మనస్సు మరియు హృదయం మొట్టమొదట ఇంటి సంస్కృతి చేత తర్వాత సమాజం యొక్క సంస్కృతి చేత ప్రభావితం చేయబడుతుంది. ఇది మంచిదే: కొన్ని సందర్భాలలో ఇది చాలా చెడుగా ఉంటుంది. తల్లియొక్క సాత్వికమైన ఆత్మ, పిల్లవాడు సాత్వికమైన ఉద్రేకాన్ని వృద్ధి చేసుకోవడంలో మొదటి పాఠంగా ఉంటుంది (1 పేతురు 3:4). ఏ విధం చేతనైనా, ఆయన రాజ్య సంస్కృతిని ప్రతి వ్యక్తి యొక్క అంతరంగ స్వభావంపై ముద్రించాలని దేవుడు కోరుతున్నాడు (ఎఫెసీ. 4:20-24).

మన కోసం శ్రేష్టమైనదేదో దేవునికి తెలుసు అనే మనం విశ్వాసం నుండి సాత్వికమైన వైఖరిని వృద్ధిపరిచే మూలం వస్తుంది. మనకు మంచి జరిగే నిమిత్తం ఆయన అన్నిటిని జరిగిస్తాడు (రోమా 8:28). ఉదాహరణకు, పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము అని యేసు చెప్పాడు. అయినా సరే ఈ నియమం తరచుగా నిర్లక్ష్యం చేయబడింది. అపొ. కార్య. 20:35లో దీని ప్రస్తావన మనం చూడగలం. మనం గనుక సాధకము చేయబడు విశ్వాస వైఖరిని కలిగియుండకపోతే సాత్వికపు వైఖరిని మనం వృద్ధి చేసుకోలేము. మనం అట్టి విశ్వాసాన్ని కలిగియుంటే మనం సంతోషంగా ఉంటాము మరియు భూమిని స్వతంత్రించుకుంటాము. ఇది యేసు వాగ్దానమై వుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. సాత్వికము అనే పదాన్ని నిర్వచించండి.
2. సాత్వికమను వైఖరిని వృద్ధి చేసుకోవడాన్ని బట్టి మనం భూమిని ఎలా స్వతంత్రించుకోగలము?
3. దేవుని నియమానికి మనల్ని మనం అప్పగించుకున్నప్పుడు మనకు కలిగే బహుమానం ఏమిటి?
4. ప్రకృతి నియమానికి మనల్ని మనం అప్పగించుకున్నప్పుడు మనకు కలిగే బహుమానాలు ఏమిటి?
5. ప్రకృతి నియమానికి మనం కట్టుబడియుండకపోతే ఫలితం ఏమిటి?
6. ప్రభుత్వ నియమాలకు మనల్ని మనం అప్పగించుకున్నప్పుడు మనకు కలిగే బహుమానం ఏమిటి?
7. సాత్వికమైన తల్లి చేత తర్ఫీదు పొందిన పిల్లవాని కోసం ఉన్న బహుమానాలు ఏమిటి?
8. "అంతా తెలుసు" అనే ఇంటిలో పెంచబడిన పిల్లవాని కొరకు ఉన్న ప్రతిఫలం ఏమిటి?
9. సాత్వికము మన వ్యక్తిత్వంలో ఒక భాగమైనప్పుడు, మనం దూషించబడి హింసించబడినప్పుడు మన ప్రతిస్పందన ఎలా ఉంటుంది?
10. సాత్వికమైన వైఖరిని వృద్ధిపరచు మూలం ఏమిటి?